మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 16 అక్టోబరు 2024 పేజీలు 8

- అలంపూర్‌లో స్టాక్ పాయింట్‌కి ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు
- లబ్ధిదారుల దగ్గర అక్రమంగా వసూలు చేస్తున్న రోషన్ గ్యాస్ ఏజెన్సీ
- రసీదు ఇవ్వకుండా ఏదేచగా అక్రమ వసులు పర్వం
- వసూలు దందపై కన్నెత్తి చూడని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు
- అక్రమ వసూళ్లపై అధికారులకు వాటాలు ఉన్నాయా?
- ఏజెన్సీ పై ఆరోపణలు వచ్చిన అధికారుల చర్యలు శూన్యం

# గోల్.. మాల్.. గోవిందా..




**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి భక్తులు తమ కోరికలు నెరవేర్చాలని వేల రూపాయలతో ఖర్చు చేసుకొని వివిధ దూర ప్రాంతాల నుంచి తిరుమల తిరుపతికి వెళ్లి దేవుని మొక్కి తాము అనుకున్న కోరికలు నెరవేర్చాలని దేవునికి ఆలయ ఉండిలో తమ మొక్కులను భక్తులు తీర్చుకుంటూరు కానీ జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ చౌరస్తాలోని ఉన్న రోషన్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ప్రజలను దోచుకుంటున్న జోగులాంబ గద్వాల జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తమకు వచ్చే ముడుపులు వస్తే చాలు అనుకుంటున్నారు. న్యాయం చేయాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రజలను దోచేస్తున్న ఏజెన్సీ వారు ఎంత దోచేస్తే అంత ఎక్కువ వాటాలు మామూలు మాకు వస్తాయని అధికారులు తూతూమంత్రంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలను దోచేస్తున్న ఏజెన్సీకే జిల్లా అధికారులు వత్తాసు పలుకుతూ ఉన్నారని ఆరోపణలు జిల్లా అధికారులపై దండిగా వినబడుతున్నాయి. ఒకవైపు ప్రజలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గ్యాస్ సిలిండలను అందించాలని ఆదేశాలు ఉన్న ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న గ్యాస్ ఏజెన్సీ వారు ఎన్ఫోర్స్మెంట్ అధికారులను తమ చేతిలో పెట్టుకొని ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల నుండి ప్రతి సిలిండర్ పై అక్రమంగా వసూలు చేస్తున్న రోషన్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల చేతిలో ఉన్న తమ అధికారాన్ని ఉపయోగించుకోకుండా ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని కాపాడకుండా నిద్రపోతున్న జిల్లా అధికారులపై ఆలంపూర్ ప్రజలు మండిపడుతున్నారు. ఈ ఏజెన్సీ పై గతంలో అనేకసార్లు జిల్లా అధికారులకు ఏజెన్సీ వారికి అనేక ఫిర్యాదులు చేసిన ప్రజల సమస్యను పట్టించుకోకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా జిల్లా అధికారులు ,ఏజెన్సీ ,వారు ప్రజల నుండి పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలంపూర్ చౌరస్తా నుండి అలంపూర్ కు మరియు మండలంలోని వివిధ గ్రామాలకు రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు హెచ్పీ సిలిండర్లను సరఫరా చేస్తూ ప్రభుత్వం నిర్ణయించిన రూ 875 రూపాయలకే ఇవ్వకుండా ఒక్కొక్క సిలిండర్ పై ప్రజల నుండి 25 రూపాయల తో పాటు సిబ్బంది చేతివాటంగా వాహనం నుండి కిందికి దింపితే పది రూపాయల చొప్పున వసూలు దందా పార్వం పెట్టారనే ఆరోపణలు దండిగా వినపడుతున్నాయి. గతంలో వాహనం లో సిలిండర్లు తీసుకొచ్చిన రోషన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిపై ఆలంపూర్ ప్రజలు చాలాసార్లు వాదనలు జరిగాయని సిలిండర్లను ఇంటింటికి ఎందుకు డెలివరీ చేస్తలేరని అంతేకాక ఒకే చోట ఉంచి లబ్ధిదారులకు ఇబ్బందిగా కలిగించే విధంగా అక్కడనుండే తీసుకు వెళ్లడం ఒక్కో సిలిండర్ పై 25 రూపాయలు ఎందుకు వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు సిబ్బందిని ప్రశ్నించగా ఆ విషయాలు మాకు ఏమి తెలియదని ఏజెన్సీ వాళ్లను అడగాలని లబ్ధిదారులపై సిబ్బంది తిరగబడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**●అల్లంపూర్ లో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు :** గత కొన్ని సంవత్సరాల క్రితం ఆలంపూర్ నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన రోషన్ హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ అలంపూర్ లో ఏర్పాటు చేయకుండా ఆలంపూర్ చౌరస్తాలో ఎందుకు ఏర్పాటు చేశారని ఆరోపణలు దండిగా వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసే విధంగా ఎలా అనుమతులు ఇచ్చారని అధికారులు ఏజెన్సీ వారితో ఏమైనా కు మ్మకు అయ్యారా అనే ఆరోపణల అధికారులపై దండిగా వెల్లువెత్తుతున్నాయి. అలంపూర్ పట్టణ కేంద్రంలోని దాదాపు పదివేల గృహాలు ఉండగా ఆలంపూర్ కు మంజూరైన రోషన్ హెచ్పీ గ్యాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆలంపూర్ ప్రజలకు మోసం చేశారని కనీసం అలంపూర్ కేంద్రంలో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయించడంలో జోగులాంబ గద్వాల జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు చెప్పిన విధంగా అధికారులు వింటున్నారా అనే కోణంలో ప్రజలు సివిల్ సప్లై అధికారులపై మండిపడుతున్నారు. రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వారు ప్రతిరోజు లబ్ధిదారులకు హెచ్పి గ్యాస్ సిలిండర్ లను ఏ విధంగా సరఫరా చేస్తున్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఇస్తున్నారా మిగతా 2లో

## నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నాణ్యమైన విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 65 ఐటిఐ కళాశాలను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యను మరింత అభివృద్ధి చేసేలా ప్రయత్నాలు జరుతున్నట్లు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 23 న ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఐటిఐ కళాశాలకు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేస్తారు అని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో భారతరత్న ఏపిజే అబ్దుల్ కలాం, వ్యాపార దిగ్గజం రతన్ టాటా విగ్రహాలు ఏర్పాటు చేస్తాము అని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో నామినేట్ పదవులు సామాజిక కోణాన్ని బట్టి ఇస్తారు అని తెలిపారు. దేశ భద్రత విషయంలో బిఆర్ఎస్ కు అవగాహన లేదు అని విమర్శించారు. 65 ఐటిఐ కళాశాలలను అప్ గ్రేడ్ చేసి, అడ్వాన్స్ ట్రేనింగ్ సెంటర్లుగా మార్చి, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తోటీటైఅప్ చేసి, మన పిల్లలకు లేటెస్ట్ టెక్నాలజీ కోర్సులను ఇచ్చి నైపుణ్యవంతులుగా చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, ఐటిఐ చేసిన ప్రతి ఒక్కరికి టాటా కన్సల్టెన్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి ఐటిఐ కళాశాలను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ గా మార్చుతున్నామని, అక్కడ 6 కోర్సులు ప్రవేశపెట్టబోతున్నామని ఈ నెల 23 న తేదీన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు గారి చేత ఈ ఐటిఐ కళాశాలకు, అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ ద్వారా 15 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, హన్వాడ మండలంలోని గుడ్డి మల్కాపూర్, టంకర, బుద్దారం నవాబు పేట రోడ్ కు కనెక్ట్ కోసం అన్నింటినీ క్లియర్ చేస్తూ ఫతేపూర్ మైసమ్మ నుంచి రోడ్ కనెక్టివిటీ 3.8 కిలోమీటర్లకు మిగతా 2లో

## సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సి, ఎస్టి, మైనారిటీ శాఖల ద్వారా మంజూరు అయిన సబ్సిడీ రుణాలు వారం రోజుల్లో గ్రౌండింగ్ అయ్యే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాల పై సమీక్ష నిర్వహించారు. ఒక్కో శాఖ ద్వారా సంవత్సరం వారీగా స్వయం ఉపాధికి మంజూరు అయిన రుణాలు, గ్రౌండింగ్ అయిన వివరాలు, ఇంకా మిగిలిపోయిన వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడానికి ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖల ద్వారా 80 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి సబ్సిడీ రూపాయలు అడ్వాన్సుగా బ్యాంకులో జమ చేసినప్పటికీ కేవలం 20 శాతం రుణం ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ప్రశ్నించారు. 2018-19 సంవత్సరం వారీగా, లబ్ధిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సంక్షేమ శాఖల అధికారులను, లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా తీసుకొని గ్రామం వారీగా మండల అభివృద్ధి అధికారులు బాధ్యత తీసుకొని వారం పది రోజుల్లో అన్ని రకాల రుణాలు గ్రౌండింగ్ అయ్యే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్ధిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా గ్రామీణాభివృద్ధి శాఖ సి.సి.లకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి. ఉమాదేవి, జడ్పి సీఈఓ యాదయ్య, ఆర్డీఓ పద్మావతి, ఈ.డి. ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సుషిత, బి.సి. సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని అప్పక్ పల్లి వద్ద నిర్మించిన నూతన మెడికల్ కళాశాల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం మెడికల్ కళాశాల మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. 32 ఎకరాల స్థలంలో నిర్మించిన మెడికల్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని, ఇంటర్నల్ రోడ్లు, ప్రధాన రహదారి నుంచి కళాశాల వరకు రోడ్డును వేయాలని టీజీఎంఐ డిసి అధికారులకు సూచించారు. ఇటీవలే జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాలను పరిశీలించిన టీజీఎమ్ఐ డిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ మెడికల్ కళాశాల గ్రౌండ్ ఫ్లోర్ లో ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించిన విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ స్టేట్ హెల్త్ డైరెక్టర్ ఆదేశాలను పాటించాలని, ఆ మేరకు గ్రౌండ్ ఫ్లోర్ లో ఎంసి హెచ్ విభాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, పరికరాలను సమకూర్చాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎం సి హెచ్ కు ప్రధానంగా ఐసీయూ, క్యాజువాలిటీ, ఆక్సిజన్, నీటి వసతి, ఆపరేషన్ థియేటర్ కు ప్రత్యేకంగా ఒక జనరేటర్, గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల వైద్య నిపుణులు అవసరమని కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. వీటితోపాటు సిటీ స్కాన్ కూడా అవసరం ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాల ఆవరణలోనే నర్సింగ్ కాలేజీకి, ఎంసిఎచ్ విభాగానికి సరిపడా నీటి వసతి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాల్సిన అవసరం ఉంటుందని ప్రిన్సిపల్ కలెక్టర్ ను కోరగా, మిషన్ భగీరథ పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ ని ఆదేశించారు. అలాగే కళాశాలలో విద్యుత్ సౌకర్యం, జనరేటర్, సీసీ కెమెరాలను ఎక్కడెక్కడ అమర్చాలో పోలీసు, ట్రాన్స్ కో, మిషన్ భగీరథ, అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి మూడు రోజులలోపు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆస్పత్రి మందుల సరఫరా కు సంబంధించి కేవలం వంద పడకల సామర్థ్యానికే అనుమతి ఉందని, ప్రస్తుత జిల్లా ఆస్పత్రి 390 పడకల తో ఏర్పాటు చేస్తే అందుకు సరిపడా మందుల సరఫరా ఇండెంట్ పంపాల్సి ఉంటుందని జిల్లా ఆస్పత్రి సూపరింటి%శీ%డెంట్ డాక్టర్ మల్లికార్జున్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని కలెక్టర్ సూచించారు. వీటితోపాటు లాండ్రీ ,పార్కింగ్, పోలీస్ అవుట్ పోస్ట్, టాయిలెట్ కాంప్లెక్స్, పోలీస్ పెట్రోలింగ్ తదితర అంశాల గురించి కళాశాల ప్రిన్సిపల్ సమావేశంలో ప్రస్తావించారు. వాటన్నిటికీ ఎం ఐ డి సి అధికారులే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇక కళాశాల కు సంబంధించిన బస్సు రావడానికి సమయం మిగతా 2లో



## నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

4.5 కోట్ల రూపాయలతో చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అటవీ అధికారుల తోటి కూడా అనుమతి తీసుకుంటామని ఆయన చెప్పారు. కిష్టంపల్లి నుంచి జూలపల్లి రోడ్ కూడా మంజూరైందని, ఎక్కడైతే తాండా లకు బిటి రోడ్డు లేవో అక్కడ బిటి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం అని ఆయన చెప్పారు. అందుకు మొదటి భాగం గా 15 కోట్లు మంజూరు అయిందని, గత 75 సంవత్సరాలుగా పరిష్కారం కానిది ఇప్పుడు పరిష్కారం లభించింది అనిఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తుంటే, వాటికి శంకుస్థాపన చేసిన రోజే దిష్టి చుక్క లాగా బిఆర్ఎస్ నాయకులు శివాలు ఎత్తుతున్నారని, ఆయన మండిపడ్డారు. ఈరోజు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మన పక్కనే దామగుండం, రంగారెడ్డి జిల్లాలో నేవీకి సంబంధించిన రాడార్ కేంద్రాన్ని ఓపెన్ చేస్తున్నారు. అది మన దేశ భద్రత అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన చెప్పారు. 2500 కిలోమీటర్ల వరకు ఈ రాడార్ కేంద్రం నుంచి వచ్చే సిగ్నల్స్ ను ట్యాప్ చేసి శత్రువుల కదలికలను గుర్తించవచ్చు అని ఆయన చెప్పారు. హైదరాబాద్ సురక్షిత ప్రాంతం కాబట్టి వికారాబాద్ ను ఎంచుకున్నారని ఆయన స్పష్టం చేశారు. కానీ దేశ భద్రత విషయంలో కూడా అవగాహన లేకుండా మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లు అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.పి.వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు చాంద్ పాషా, లక్ష్మణ్ నాయక్, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

పడుతుందని, అంతవరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం గురించి కళాశాల ప్రిన్సిపల్ ఆర్టీసీ డిఎం లావణ్య తో చర్చించారు. ఓ పి వేళలలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి కళాశాల లోపలికి బస్సులు నడిపించేలా చూడాలని ప్రిన్సిపల్ ఆర్టీసీ డిఎం ను కోరారు. కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేసేందుకు అడ్వాన్స్ గా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని, ఓపీ సమయానికి బస్సులను కళాశాల లోపలికి వచ్చేలా తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రయత్నిస్తానని డీఎం లావణ్య తెలిపారు. చివరగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 26న బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్) శిబిర నిర్వాహన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం వస్తుందని, నారాయణపేటలో ఏర్పాటు చేసే బి ఎల్ ఎస్ కు ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, పోలీసు శాఖలో అత్యవసర సేవలు అందించే సిబ్బంది, మున్సిపల్ కార్మికులు సిబ్బందికి అవగాహన కల్పిస్తారని తెలిపారు. అయితే కళాశాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూలు ఖరారు కాకముందే అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ట్రాన్స్ కో ఎస్ ఈ ప్రభాకర్, ఆర్ అండ్ బి డి ఈ రాములు, సీఐ శివశంకర్, మెడికల్ కళాశాల వైద్య బృందం పాల్గొన్నారు.

## విదేశీ ఉన్నత విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తులు

**పాలమూరు మేజర్ న్యూస్ :** విదేశాల్లో ఉన్నత విద్య పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివేందుకు అవసరమైన ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కే సుదర్శన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 25 ఏడాదికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఈనెల 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల అవార్డ్స్ ఆదాయం 5 లక్షలకు మించరాదని, గ్రాడ్యుయేషన్ లో 60 శాతం మార్కులు పొందాలని, 35 సంవత్సరాల వయసు మించకూడదని ఇతర వివరాలకు 08542-220020 నెంబర్ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## పేదింటి విద్యార్థి గౌరీకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్థిక చేయూత



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** మండలం లోని కల్వరాల గ్రామానికి చెందిన బోరెల్లి గౌరీ ఇటీవల వెలువడిన నీట్ ఫలితల్లో ప్రతిభ కనబరచి హైదరాబాద్ పఠాన్ చెరువు లోని మహేశ్వర వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందితో కాలేజీ ఫీజు కట్టలేకపోవడం మూలంగా విద్యకు దూరమయ్యే దుస్తుతి సోషల్ మీడియా. ట్విట్టర్ లో ప్రచారం అయింది. ట్విట్టర్ లో బిఆర్స్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ స్పందించి మొదటి సంవత్సర ఫీజుకు సంబందించి అవసరం అయ్యే డబ్బులను చెక్కు రూపేణా అందజేశారు. గౌరీ ఎంబిబిఎస్ విద్య పూర్తి అయ్యే ఖర్చును బరిస్తానని విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం పట్ల కెటిఆర్ చేసిన మేలును మరచిపోలేమని వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కెటిఆర్ చేసిన ఆర్థిక చేయూతను గ్రామస్తులు హర్షిస్తున్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తకోట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట పోలీస్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి స్టేషన్లో రికార్డ్సును, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ ఆవరణంలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్, శివ కుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సహాయ ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక




**కృష్ణ మేజర్ న్యూస్ :** సహాయ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడేబల్లూర్ గ్రామానికి చెందిన వాకిటి బస్వరాజ్ ,రాష్ట్ర సహ కార్యదర్శిగా ముడుమాల్ గ్రామానికి చెందిన తిమ్మయ్య లు ఎన్నికయ్యారు. సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ ఎన్నికైన వారికి నియామక పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సహయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు రాష్ట్రాల్లో ఎవరు రక్తం లేకుండా చనిపోకూడదని ఉద్దేశ్యంతో ఈ ఫౌండేషన్ ప్రారంభించి రక్తదానాలు, తెల్ల రక్త కణాలు, ప్లాస్మా దానాలు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో సభ్యులుగా నియమించడం పట్ల మునుముందు ప్రజలకు తమ వంతు సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం సహాయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.

## గోల్.. మాల్.. గోవిందా..

(మొదటి పేజీ తరువాయి)

లేదా అనే కోణంలో అధికారులు తనిఖీ చేయాల్సి ఉండగా ఏ రోజు కూడా వాటిపై తనిఖీలు చేసిన సందర్భాలు లేవని అధికారులు ఇంత ఘోరంగా విఫలమవుతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. అలంపూర్ మండలంలోని 14 గ్రామాల ప్రజలు ప్రతిరోజు చాలామంది హెచ్.పీ గ్యాస్ సిలిండర్ లకు ఇబ్బంది పడుతూ గ్రామాలకు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో సిలిండర్లు అందుతాయా లేదా అని ఆవేదనలో గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

● **డబ్బులు తీసుకుంటారు రసీదు ఇవ్వరు :** ప్రజల నుండి రోషన్ హెచ్పి గ్యాస్ సిబ్బంది లబ్ధిదారుల నుండి డబ్బులు తీసుకుంటారు తప్ప అట్టి సిలిండర్కు రసీదులు ఇవ్వరని ఆరోపణలు దండిగా వెలువెత్తుతున్నాయి. లబ్ధిదారులు సిబ్బందిని రసీదులు అడుగుతే ఆలంపూర్ చౌరస్తాలోని గ్యాస్ ఏజెన్సీ దగ్గరికి వచ్చి తీసుకోవాలని లేనిపోని సమాధానాలను లబ్ధిదారులకు చెప్పడం జరుగుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి లబ్ధిదారుడు సిలిండర్ తీసుకున్న వెంటనే గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది రసీదు ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నా రసీదులు ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ లబ్ధిదారులపైనే లేనిపోని ఆరోపణలు చేస్తూ రసీదులు ఏం చేసుకుంటారో చేసుకోండి అని లబ్ధిదారులపై మండిపడుతూ ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ 875 రూపాయలు ఉండగా అదనంగా రూ 25 రూపాయలు తో మొత్తం 900 రూపాయలు తీసుకొని లబ్ధిదారులకు సిలిండర్ను అందజేయడం జరుగుతుంది. ప్రతిరోజు వేల రూపాయలు ప్రజల నుండి దోపిడీ చేస్తున్న రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ పై జిల్లా అధికారులు దాడులు చేసి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రతి గ్రామంలో ఒక్కొక్క సిలిండర్పై అదనంగా పెద్ద ఎత్తున వసూలు చేస్తూ వేల రూపాయలను ప్రజల నుండి దోచేస్తున్న రోషన్ హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ పై విచారణ చేసి జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆలంపూర్ మరియు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

● **అక్రమ వసూళ్లపై అధికారులకు వాటాలు ఉన్నాయా? :** రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వారు ఒక్కొక్క సిలిండర్ పై అదనంగా రూ 25 రూపాయలు వసూలు చేస్తున్న వాటిపై జోగులాంబ గద్వాల జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఏమైనా వాటలు ఉన్నాయా అని ప్రజలు చర్చించుకుంటు న్నారు. ప్రతిరోజు పెద్ద ఎత్తున వేల రూపాయలను అక్రమంగా వసూలు చేసిన వాటిపై జిల్లా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు సమాధానం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కానీ జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మాత్రం ఎవరేమనుకున్నా మాకెందుకులే మాకు వచ్చే వాటిలో వస్తే చాలు అనే ధోరణిలో నిద్రమత్తులో నిద్రపోతున్నారని ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని కాపాడాల్సిన అధికారులే నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తూ మొత్తం తథాంగం తెలిసిన కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు అర్థం కావడంలేదని గ్యాస్ సిలిండర్లు తీసుకునే లబ్ధిదారులు జోగులాంబ గద్వాల జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులపై మండిపడుతున్నారు. ప్రతిరోజు గ్రామాలకు ఎన్ని సిలిండర్లు పోతున్నాయి ఎంతమందికి సిలిండర్లను ఏజెన్సీ వారు అందజేస్తున్నారు ఎవరెవరు ఆన్లైన్లో సిలిండర్లను బుక్ చేసుకుంటున్నారు కనీసం గ్రామాలలో పర్యటించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్న కూడా ఏ ఒక్కరోజు కూడా గ్రామాలలో పర్యటించకుండా అధికారులు గ్యాస్ ఏజెన్సీకే మద్దతు పలుకుతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని వెంటనే జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ చర్యలు తీసుకొని పెద్ద మొత్తంలో వసూలు దందా చేస్తున్న ఏజెన్సీ పై నిద్రమత్తులో ఉన్న అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

● **వసుల్ల దందాపై కన్నెత్తి చూడని అధికారులు :** ప్రతి సిలిండర్ పై అక్రమంగా 25 రూపాయలు వసూలు చేస్తున్న రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ పై జోగులాంబ గద్వాల జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇప్పటివరకు కన్నెత్తి చూడకపోవడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన జిల్లా అధికారులే ఎలాంటి న్యాయం చేయకపోవడం ప్రజలను దోచేస్తున్న వారికి సపోర్టుగా ఉండి వారి దందాలకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు మెండుగా వెలువెత్తుతున్నాయి. రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వారు ప్రజల నుండి దోచేస్తున్న సొమ్ములో కొంత భాగం అధికారులకు ముట్ట చెబుతున్నారని ఆరోపణలు దండిగా వస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ వసుల దండను ఆపాల్సిన అధికారులే నిద్రమత్తులో ఉండి నిద్రపోతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వివిధ రకాలుగా ప్రజలు అధికారులపై చర్చించుకుంటున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ మండల కేంద్రంలోని మరియు గ్రామాలలో పెద్ద ఎత్తున వసుల చేపడుతున్న రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ పై ఎందుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారు అర్థం కావడంలేదని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. 875 రూపాయలకే లబ్ధిదారులకు సిలిండర్లను ఇంటి దగ్గరకు సరఫరా చేయాల్సి ఉండగా అట్టి అనుమతులను ఏజెన్సీ వారు తుంగతుర్తి తమకు ఇష్టం వచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపి లబ్ధిదారులకు ఇబ్బందులు చేస్తూ లబ్ధిదారులు తీసుక వెళ్లే విధంగా సిలిండర్లు ఇస్తున్నారని ఇలాంటి పద్ధతిని మానుకొని అలంపూర్ లోని స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సిలిండర్లను సరపర చేయాలని జిల్లా కలెక్టర్ను ప్రజలు కోరుతున్నారు.

● **ఏజెన్సీ పై తప్పకుండా చర్యలు తీసుకుంటాం..** బ్రహ్మయ్య ఎన్ఫోర్స్మెంట్ డీటీ : అలంపూర్ చౌరస్తా లోని ఉన్న రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వారు ఒక్కొక్క సిలిండర్ పై 25 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్న సమాచారంతో వారిపై తప్పకుండా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నిర్ణయించిన ధర 875 రూపాయలకు మాత్రమే సిలిండర్ను లబ్ధిదారుని ఇంటి దగ్గరకు డెలివరీ చేయాలి. ఎక్కువ వసూలు చేస్తే సహించేది లేదు. వీటిపై విచారణ చేపడతాం.

● **స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసే బాధ్యత అధికారులపై ఉంది...**



అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలోని రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వారు స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి అలంపూర్ ప్రజలతోపాటు గ్రామాలకు సిలిండర్లను అందజేయాలి. చాలా కాలంగా ఆలంపూర్ ప్రజలు సిలిండర్ల కొరకు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక్కొక్క సిలిండర్ 875 రూపాయలకు మాత్రమే ఇవ్వాలి అక్రమంగా 25 రూపాయలు వసూలు చేసి మొత్తం లబ్ధిదారులతో 900 రూపాయలు వసూలు చేస్తున్నారు. సిబ్బంది వాహనం నుండి కిందికి దింపితే మరో పది నుంచి 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

– సంజీవ నాయుడు

## బాధితున్ని పరిమర్శించి ఆర్థిక సాయం : మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న మల్లాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పి జగన్ మోహన్ చికిత్స పొందుతున్న హైదరాబాదులో ఎం,ఎన్, జే ఆసుపత్రిలో బాధితున్ని కోతలాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితుడుకి ప్లేట్లెట్స్ పడిపోయి చికిత్స కొరకు డబ్బులు లేక చాలా ఇబ్బందుల్లో కుటుంబీకులు ఉన్నారని తెలిపారు. బీద కుటుంబానికి చెందిన జగన్మోహన్ కు ఆర్థిక సాయం అందించడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. మండలంలో ఉన్న దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి ఈ ఫోన్ నెంబర్ కి 9908641903 డబ్బులు పంపించాలని ఆయన తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీవో



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నీ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలో మంగళవారం మధ్యాహ్నం భోజనాన్ని ఎంపీడీవో శంకర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలోని బాల బాలికలకు మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు పాఠశాలలో బియ్యం నిల్వలు ఈ నెల వరకు సరిపోతాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు దసరా పండుగ అనంతరం పాఠశాల ప్రారంభమైన అనంతరం మండల అధికారి తనఖ నిర్వహించారు విద్యార్థులకు మంచి భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## చేతుల పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుందాం మీర్జాపూర్‌లో విద్యార్థుల ప్రతిజ్ఞ




**కోస్గి మేజర్ న్యూస్:** అపరిశుభ్రతతో కూడిన చేతుల వల్ల అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున చేతుల పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుందామని విద్యార్థుల ప్రతిజ్ఞ చేశారు.మంగళవారం (గ్లోబల్ హాండ్ వాష్‌డే) ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని కోస్గి మండలంలోని మీర్జా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేతుల పరిశుభ్రత అవశ్యకత.. అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హరిత దళ సమన్వయకర్త(%చీ+జ% కోఆర్డినేటర్) వార్ల మల్లేశం మాట్లాడుతూ భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత విధిగా చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. నిత్యం వివిధరకాల పనులను చేతులతో చేస్తామని, అనేక పదార్థాలను వస్తువులను తాకడం వలన చేతుల ద్వారా సూక్ష్మజీవులు శరీరాన్ని చేరి వ్యాధులు కలిగిస్తాయని అన్నారు. సుమారు 200కు పైగా వ్యాధులు సూక్ష్మజీవుల వల్ల వస్తున్నాయని తెలిపారు. మనిషి ఆరోగ్యం పరిశుభ్రత పైనే ఆధారపడి ఉందని శుభ్రమైన చేతులే అంటువ్యాధులను అరికట్ట గలవని అన్నారు. చేతులను ప్రతిరోజు కనీసం రెండుసార్లు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పేర్కొంటూ చేతులు కడుక్కునే విధానం పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. అంతకుముందు సూక్ష్మ జీవుల వల్ల కలిగే వ్యాధులు జాగ్రత్తలు అనే విషయాలపై వీడియో ప్రదర్శన తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి ఆలయ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన బీరం మాధవరెడ్డి మంగళవారం ఆలయ ప్రాంగణాల్లో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లచ్చునాయక్, ఆలయ కమిషనర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు**





**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటారని జిల్లా అదనపు అధికారి డాక్టర్ బి శ్రీనివాసులు తెలిపారు మండల పరిధిలోనిపొలికే పహాడ్ గ్రామంలో అనుమానిత జ్వర పీడిత సర్వే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి పలు సూచనలు చేశారు కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగి చికెన్ గునియా వ్యాధులు రాకుండా తగు సూచనలు చేశారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికి ఒకసారి ఇంటిలోని మంచినీటి వనరులైన నీటితోట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పాత నీటిని పారబోసి కొత్తనీటిని పట్టుకోవాలని దీని వలన దోమల లార్వా వృద్ధి చెందకుండా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని నివాస పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి బోండాల్లో వాడని ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పూల కుండీల్లో నిలువ చేసిన పాత టైర్లల్లో ఎయిర్ కూలర్ లలో పగిలిన మట్టి కుండలో మట్టి చిప్పల్లో వాడని రుబ్బు రోళల్లో నిలువ నీరు లేక వర్షపు నీరు చేరడం వల్ల వీటిలో దోమల సంతతి పెరిగి మనుషులను కుట్టడం వలన కీటక జనిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఈగల వలన అతిసార వ్యాధి టైఫాయిడ్ జ్వరం వచ్చే ప్రమాదం ఉంది అని తెలిపారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని వివరించారు వర్షాకాలం కాబట్టి గ్రామాలలో అపరిశుద్ధ పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నది కాబట్టి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పరస్పర సమన్వయంతో ఎప్పటికప్పుడు గ్రామంలోని చెత్త మురికి నీరు నిలువ లేకుండా పారిశుద్ధ పనులు నిరంతరం శాస్త్రీయ పద్ధతిలో పూర్తి చేస్తే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఏఎంఓ కుమారస్వామి హెల్త్ కమిటీ హెల్త్ ఆఫీసర్స్ జి శ్రీనివాస్ సిద్ధ గౌడ హెచ్ ఎస్సు సుమిత్ర సుచిత్ర హెచ్ ఏ రమాదేవి ఆశ అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మదనాపురం ఐకెపి ఏపీఎం కృష్ణవేణి ..?

**- కొన్నూరు గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలిని ఏడాదికే తొలగింపు..! - నిబంధనలు పాటించని ఐకెపి ఏపిఎం**



మదనాపురం మేజర్ న్యూస్ : మదనాపురం మండలం కొన్నూరు గ్రామం లో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్నిక 15.7.2023 న మదనాపురం మండలం ఏపిఎం, మండలం సిబ్బంది ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలి పదవి కాలం బైలా ప్రకారం 3సంవత్సరాలు ఉండగా 15 నెలలకే కొత్త అధ్యక్షురాలిని ఏ.పి.ఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి మహిళా సంఘాల సభ్యులతో బలవంతంగా సంతకాలు పెట్టించి బుక్ కీపర్ ద్వారా తీర్మానం రాయించి మార్చడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం మాది మేము చెప్పినట్లే చేయాలి అని గ్రామాలలో నాయకుల మాటలు విని ఏ.పి.ఎం. బై లా కు విరుద్ధంగా గ్రామాలలో కలగజేసుకొని రాజకీయం చేస్తుంది. గ్రామ మాజీ అధ్యక్షురాలు ఎందుకు ఏపి ఎం మేడం ఎవరి ద్వారా నన్ను తీసేశారు. ఎన్నుకున్నప్పుడు మా గ్రామానికి వచ్చి మహిళా సంఘాలతో మీటింగ్‌లు పెట్టి మహిళా సంఘాల సభ్యులతో చేతులు ఎత్తి జరిపేవారు. ఇప్పుడు అంతా అత్యవసరం ఏమొచ్చింది అని అడగగా నాకు సంబంధం లేదు మీరు మీరు ఊర్లలో చూసుకోండి అని సమాధానం చెబుతుంది. బుక్ కీపర్ సంధ్యను అడగగా ఆమె కూడా నాకు తెలియదు. నన్ను మదనాపురం సమైక్య భవనం దగ్గరికి రమ్మంటే వచ్చాను నాకు తెలియదు అని ఆమె చెబుతుంది. ఇంతకీ ఏ.పి.ఎం,సి.సిలు ఎందుకు ఉన్నట్లు మహిళా సంఘాలకు ఏమైన ప్రాబ్లం వస్తే ఎవరిని అడగాలి. మేము కూడా నెల తర్వాత ఇంటింటికి వెళ్లి మహిళా సంఘాల సభ్యులతో సంతకాలు తీసుకొచ్చి కొత్తవారిని మార్చమంటే మారుస్తారా అని అడిగితే మారుస్తారా . అదేవిదంగా మహిళా సంఘాలకు లోన్లు విడుదల అయ్యేటప్పుడు కూడా ఏపిఎం, సీసీలకు చేతివాటం ఇవ్వాల్సిందే ఈ విషయం మదనాపురం మండలంలోని ప్రతి గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల ఆవేదన ఇది ఏంటని ప్రశ్నిస్తే ఇప్పుడు కొత్తఏమి కాదు ఒక్కరు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. వీళ్లకు జీతాలు వస్తున్న మహిళా సంఘాలను పట్టిపీడిస్తున్నారు. కావాలంటే వెయ్యి మంది మహిళా సంఘాల మహిళలు ముందుకు వచ్చి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయం పైన పీ డి, కలెక్టర్ మదనపురం మండల సమైక్య ఏపిఎం కృష్ణవేణి పై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**- ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సంస్కృతి సాంప్రదాయాల గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించగా ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం మనసంస్కృతి సాంప్రదాయాలను గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాల బాలికలకు తెలియజేయాల న్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడటం జరగాలన్నారు. లింగ అసమానతలు, విద్యా పోషణ చట్టపరమైన హక్కులు మొదలగునవి బాల్య వివాహం పై, వివక్ష పై అవగాహన పెంచడం అని తెలిపారు. అలాగే ఏపీపీ సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మిడ్జిల్ మండలానికి రాక

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు (మెంబర్షిప్ డ్రైవ్) పరిశీలనకు విచ్చేయుచున్నారు.కావున గిరిజన సోదరులు, సోదరీ మహిళలు, పైనా పేర్కొన్న మండలాల బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిల్లు సభ్యత్వ మండల ప్రముఖులు,అసెంబ్లీ ప్రముఖులు, జిల్లా ప్రముఖులు, మండల పాదాధికారులు, జిల్లా పాదాధికారులు,జడ్చర్ల అసెంబ్లీలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మరియు రాష్ట్ర నాయకులు, అందరు కూడా సభ్యత్వ పరిశీలన కార్యక్రమంలో పాల్గొనాలి అని పాలమూరు జిల్లా బిజెపి గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ తెలియజేశారు.

## పంచాలింగాల క్షేత్ర పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన దేవస్థాన కమిటీ చైర్మన్ బేరం మాధవరెడ్డి



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలపరిధిలో గల శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన క్షేత్రం గుట్టకింద ఉన్న బోగమహేశ్వరంలో పంచలింగలా క్షేత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పంచలింగాల ఆలయాన్ని పునర్నిర్మాణం పనులను మంగళవారం ప్రారంభించిన దేవస్థాన కమిటీ చైర్మన్ బీర%శీ% మాధవ రెడ్డి చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన పై అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రత్యేకమైన చొరువ తీసుకొని ఎపుడు సమీక్ష జరుపుతూ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి డైరెక్టర్ పవన్ కుమార్,మాజీ చైర్మన్ లచ్చు నాయక్ ఆలయ ఈవో శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ నాయక్, జబ్బు వెంకట్, శివ, నరసింహ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టైలర్ నానమోని మన్నెంకు ఘన సన్మానం : సమాజ సేవకు తన వంతు కృషి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** గాంధీ జయంతి ని పురస్కరించుకొని రక్త దానం చేసిన 32 మంది దాతలకు ప్రేమ్ టైలర్ యజమాని నానమోని మన్నెం హెల్మెట్ బహుకరణ అందజేసి ఆకర్షణీయంగా నిలిచినందున, మంగళవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు సూపరింటెండెంట్ డాక్టర్. రంగారావు శాలువా తో సత్కరించి అభినందించారు. నానమోని మన్నెం సూపరింటెండెంట్ కు తన కూతురు కావేరి చిత్రీకరించిన మహాత్ముని ఫోటోను బహుకరించారు. అనంతరం డాక్టర్ రంగారావు మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే నానమోని మన్యం మునుముందు ఇలాంటి గొప్ప గొప్ప సేవా కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు ప్లాస్టిక్ నిర్మూలనకై తన సొంత నిధులతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూ తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారని ఆయన అన్నారు ఇలాంటి సమాజ ప్రేమికుని పైన ప్రభుత్వం దృష్టి సారించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ణజూ – =మీా% డాక్టర్.శివ ప్రసాద్ సార్ , నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్.గౌరీ దేవీ మేడం, బ్లడ్ బ్యాంక్ %ూ=ూ% .వాకిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ముమ్మరంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుంది. మంగళవారం మండల పరిధిలోని కున్సి లో 74 వ బూత్ లో మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో పురవీధులలో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మోదీ హయంలో జరిగినా అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, బూతు అధ్యక్షులు శరణప్ప, మల్లికార్జున, నల్లే సాయిబన్న, మహాదేవప్ప, ,ఆనంద్ ,అశోక్ గౌడ్, పిట్టల ధర్మరాయ ,శ్రీకాంత్ గౌడ్,బుగ్గోజీ, లింగన్న గౌడ్, నర్సన్ గౌడ్,సబు గౌడ్,బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 17న రౌండ్ టేబుల్ సమావేశం



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 17 పూలే అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు బోయపల్లి నరసింహులు, మామిడి సామెల్ మంగళవారం జరిగిన ఓ సమావేశంలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో ఉదయం 10:30 గంటలకు జరిగే సమావేశానికి వివిధ దళిత సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డా దళిత నాయకులకు నామినేట్ పదవులు ఇవ్వాలనే అంశంపై చర్చించి కార్యాచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో పూలే అంబేద్కర్ జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రఘునాథ్, ఎండి నిరంజన్ పాల్గొన్నారు.

## ఈనెల 20 న రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు,ఈనెల 20న ఆదివారము మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో, నారాయణపేట జిల్లా స్థాయి బాల బాలికలకు రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు. బాలురకు 20 కిలోమీటర్లు ,బాలికలకు 10 కిలోమీటర్లు పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్ రాజ్ పురోహిత్, బి.గోపాలం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ14 సంవత్సరాల లోపు బాల బాలికలు 2010 నుండి 2012 మధ్యన జన్మించి ఉండాలి. 16 సంవత్సరాల లోపు బాల బాలికలు 2008 నుండి 2009 మధ్యన జన్మించి ఉండాలి .18 సంవత్సరాల లోపు బాల బాలికలు 2006 నుండి 2007 మధ్యలో జన్మించి ఉండాలి. 23 సంవత్సరాల లోపు పురుషులుకు మాత్రమే 2002 నుండి 2005 మధ్యన జన్మించి ఉండాలి. వీరికి 40 కిలోమీటర్ల పోటీలు ఉంటాయి. 23 సంవత్సరాలు పైబడిన పురుషులకు 40 కిలోమీటర్లు, మహిళలకు 20 కిలోమీటర్లు పోటీలు ఉంటాయిని ,ఈ జిల్లా స్థాయి సైకిల్ పోటీలను మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి ఉదయము 8 గంటలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభిస్తారని బిగోపాలం తెలిపారు. ఈ జిల్లా స్థాయి సైకలింగ్ పోటీలలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విజేతలను నవంబర్ 4 నుండి 6 వరకు జనగాం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలకు పంపుతామని ,ఈ జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలలో పాల్గొను క్రీడాకారులు తమ సొంత సైకిల్లుతో, బోనఫైడ్ ,ఆధార్ కార్డుతో పాల్గొనాలని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో పాల్గొని ,సర్టిఫికెట్స్ పొందిన వారు స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు పొందుటకు, పై చదువులు చదువుటకు చలా ఉపయోగపడతాయిని, బి.గోపాలం తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు తాన్ సింగ్ రాజ్ పురోహిత్ ,నిర్వాహన కార్యదర్శులు అమ్రేష్, దామోదర్ ,రమేష్ కుమార్ పాల్గొన్నారు.మిగతా వివరాలకు 77 02 71 31 39 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## గ్రామాలలో దోమకాటు వ్యాధులపై అవగాహన



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెలుగొండ,వట్టెం,శాయిన్ పల్లి గ్రామాలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అనుగుణంగా దోమకాటు వ్యాధులపై అవగాహన ఆంటీ లార్వా ఆపరేషన్ ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలతో మంగళ వారం నాడు నిర్వహించినట్లు బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎం. శివకుమార్ తెలిపారు. దోమకాటుతో మలేరియా, చికున్ గునియా,డెంగ్యూ, మెదడువాపు,బోదకాలు వ్యాధులు మాత్రమే సోకుతాయని అన్నారు. గ్రామాలలో ప్రతి కుటుంబం నీటిని మరగకాచి చల్లార్చి వడపోసి తాగాలని సూచించారు.కలుషిత నీటి వల్ల వాంతులు విరేచనాలు, కడుపునొప్పి,పసిరికలు వ్యాధులు చూస్తాయని, జ్వర పీడితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.టెస్ట్ నిర్వహణ అనంతరం తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా రక్త పరీక్షల రిపోర్టు సూచించిన సెల్నెంబర్ కు లింకు వస్తున్నట్లు తెలిపారు.రోగులు ఆసుపత్రికి వచ్చే సమయంలో ఆధార్ కార్డు సెల్ నెంబర్ తప్పనిసరిగా వెంటబెట్టుకొని రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ రవళి ఆరోగ్య విస్తీర్ణ అధికారి రమేష్ కుమార్ సూపర్వైజర్ అశోక్,ఆరోగ్య కార్యకర్త బేబిఉమ,మీనాకుమారి,రామలింగమ్మ,శ్వేత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల తెగుళ్లపై జాగ్రతలు : మండల వ్యవసాయ అధికారి అరవింద్



**అమరచింత, మేజర్ న్యూస్:** వరి పంటలపై ఆశించినటువంటి సుడిదోమ, బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు, పొట్ట కుళ్ళు తెగుళ్లపై రైతులకు మండల వ్యవసాయ అధికారి అరవింద్ అవగాహన కల్పించారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం రైతుల సమావేశంలో అరబింద్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలపు సీజన్లో వరి పంటలకు వచ్చే తెగుళ్లపై రైతులందరూ తగు జాగ్రత్తలు తీసుకొని సరియైన మోతాదు తో ఎరువులను వాడాలని రైతులకు అవగాహన కల్పించారు. త్వరలో ఏర్పాటు చేయబోయే వరి కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సన్న రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పై ఉన్న పలు అనుమానాలను నివృత్తి చేస్తూ మండల వ్యవసాయ అధికారి అరవింద్ అవగాహన కల్పించారు. అదేవిధంగా రాబోయే యాసంగిలో రైతులు సాగు చేసే పంటలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పత్తి పంట కోతల తర్వాత మినుము పంట సాగు చేయడంలో రైతులకు మెలకువలు, లాభాల గురించి తెలియజేశారు. అలాగే పిఎం కిసాన్ పథకంపై ఉండే సందేహాలను గూర్చి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి -ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహన చోదకులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ... వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నరేష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభను జయప్రదం చేద్దాం : మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తు ఈ నేల 27న నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మాలల ఆత్మగౌరవ సభను విజవంతం చేయాలని మాలమహానాడు వనపర్తి జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి. ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు జెట్టి వెంకటస్వామి పిలుపునిచ్చారు. వీపనగండ్ల లోని మహనీయుల విగ్రహాల సముదాయం దగ్గర మాల కుటుంబాలతో కలిసి ఆత్మగౌరవ పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్రాలు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం మాలలకు అన్యాయం చేయడమే అన్నారు. గౌరవ కోర్టు మాలల కుటుంబాలను వారికీ జరిగే నష్టన్ని గుర్తిస్తే బాగుండేది అన్నారు. ఆత్మగౌరవ సభకు కుటుంబాలు. విద్యార్థి. ఉద్యోగులు అధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మొజర్ల రమేశ్వర్ రావు. వీరయ్య. నాయకులు కేశవులు. కురుమయ్య. గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు అత్యుత్తమ ఉత్తీర్ణత బెల్టుల ప్రధానం



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు థాయిక్వాండో విద్యార్థిని విద్యార్థుల బెల్టు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోషన్ ఎగ్జామినేషన్లో పాల్గొన్న రాష్ట్ర తైక్వాండో జనరల్ సెక్రటరీ మాస్టర్ కె శ్రీహరి మరియు జోగులాంబ గద్వాల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ మాస్టర్ షేక్షావలి ఆచారి ఉన్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు బెల్టు ఎగ్జామినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ శ్రీనివాసులు శెట్టి , రవికుమార్ మాస్టర్ కే సుధీర్ కుమార్ మరియు సీనియర్ బ్లాక్ డైట్ విద్యార్థుల విద్యార్థులు ఈ ఎగ్జామినేషన్ లో పాల్గొని ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బెల్టు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి : పశువైద్యాధికారి శివకుమార్



**చారకొండ, మేజర్ న్యూస్ :** పశువులకు గాలికుంటు టీకాలు త్ వ్ ్ప ని స్ రి గా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రా రం భి ం చా రు. ఈసందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ శి వ క్ ు వ ా ర్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలను వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈఅవకాశాన్ని పశువుల యజమానులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : కమిషనర్ నూరుల్ నజీబ్



**అమరచింత, మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పురపాలక కమిషనర్ నూరుల్ నజీబ్ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ లోని ఏడవ వార్డులో స్పెషల్ డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూరుల్ నజీబ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో ఉండే నిల్వ నీటిని ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. డ్రై డే సందర్భంగా పురపాలక సిబ్బంది మురుగ కాలువలలో ఉన్న చెత్తాచెదారం తీసివేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. దోమల నివారణకై జాగ్రత్తలు పాటించాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్పర్సన్ వి. మంగమ్మ నాగభూషణం గౌడ్, ఆశా వర్కర్లు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు

**- ప్రజల మన్ననలు పొందేలా అధికారులు విధులు నిర్వహించాలి - గ్రామాలలో క్రైం ప్రివెన్షన్ పై దృష్టి పెట్టాలి**

**- వార్షిక తనిఖీల్లో భాగంగా నర్వ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ లింగయ్య.**



**నర్వ మేజర్ న్యూస్:** వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం డి.ఎస్.పి లింగయ్య నారాయణ పేట జిల్లా నర్వ మండల పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు.పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని సర్వీస్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలతో మరియు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులం దరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జిల్లా పరిధిలోనే ఉండి విధులు నిర్వహించాలని, సమయం దొరికినప్పుడు ఫ్యామిలీతో సంతోషంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%ం% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసిటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్.ఐ.అర్ లను, సిడిఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని డిఎస్పీ లింగయ్య తెలిపారు.గ్రామాలలో పూర్తి సమాచారాన్ని విపిఓ పోలీస్ అధికారులు తెలుసుకొని ఉండాలని, వారంలో రెండు మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, నేరం జరిగాక ఛేదించే కన్న నేరాలు జరగకుండా ముందస్తుగా గుర్తించి నేరాలు జరుగకుండ చూసుకోవాలని అన్నారు. సైబర్‌నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమం ఏఎస్సై మన్యం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిడ్జిల్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశానుసా రంగా మంగళవారం రోజున %ూాజూ% కార్యాలయంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 10:30 నిమిషాలకు ప్రారంభించారు.రైతులు అందరూ ఈ సదుపాయన్ని వినియోగించుగలరు. ప్రభుత్వం వరి పంట చివరి పంట పండే వరకు కొనటం జరుగుతుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో %ూాజూ% చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ తంగెళ్ల అల్వాల్ రెడ్డి,%ూావీజ% డైరెక్టర్లు,%ూాజూ% డైరెక్టర్లు,రైతులు, మాజీ ఎంపీటీసీ మొహ్మద్ గౌస్,డిష్, మాజీ ఎంపీటీసీ రాజా రెడ్డి. బాల్ రెడ్డి,సాయిలు ,వేముల భాస్కర్ రెడ్డి,రవీందర్,బుచ్చి రెడ్డి, బందరి వెంకటయ్య, నరేందర్ రెడ్డి. సంపత్ కుమార్ ,సత్యం గుప్తా, జహంగీర్ , రాము గౌడ్ ,ఆదమ్ ,షేక్ ఉస్మాన్ ,అశోక్ వెంకటయ్య గౌడ్,బాలయ్య ,శ్రీను నాయక్ ,పర్వతాలు ,జహీర్ అంజి,గోదా కృష్ణ ,కృష్ణ ,పసుల కృష్ణ ,వడ్డే కృష్ణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు,అగ్రికల్చర్ ఆఫీసర్ భగత్ గౌడ్, అఖిలపక్షం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందడం బాధాకరం

**- బండరావిపాకుల. జంగమయ పల్లి గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అధైర్య పడకండి.. అండగా ఉంటా కుటుంబంలో ఒకడి గా ఉండి ఆదుకుంటానని విద్యుత్ ప్రమాదంలో భార్యాభర్తలు చనిపోవడం తనను తీవ్రంగా కలిచి వేసిందని మృతుల కుటుంబాలను విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం చెల్లించే విధంగా ఆదుకుంటానని మృతుల కుటుంబ సభ్యులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భరోసా ఇచ్చారు. జంగమయ పల్లి గ్రామానికి చెందిన పుల్లూరి భాస్కర్ ఈనెల 11న హైదరాబాదులో ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం గ్రామానికి వెళ్ళిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి యువకుడి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈనెల 14వ తేదీ అనారోగ్యంతో మృతి చెందిన మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈనెల 10వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన మద్ది గట్ల వెంకటయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాడా సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు రేవల్లి మండలం బండరాయి పాకుల గ్రామంలో ఈనెల 11వ తేదీన విద్యుత్ షాక్‌తో మృతి చెందిన దంపతులు బక్కయ్య నాగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని బక్కయ్య నాగమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పోశయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ గోపాల్పేట నాయకులు సత్య శిలా రెడ్డి ఆయా గ్రామల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగిస్తున్న డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య




**పెద్దమందడి, మేజర్‌న్యూస్ :** మంగళవారం పెద్దమందడి మండలం, జగత్ పల్లి గ్రామం లో వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ కుటుంబ అవసరాలకు అప్పుగా తీసుకునేటప్పుడు ఇచ్చేటప్పుడు తగిన నిబంధనలు పాటించాలని ప్రామిసరీ నోటు లేదా చెక్కు లాంటివి తీసుకోవాలని వాటిపైన తేదీ సంతకాలు లేని పక్షంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని తెలియజేశారు. వీటి కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని తెలియజేశారు. యూ మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన కాగితాలు లేనిపక్షంలో వారి పై క్రిమినల్ కేసులు అవుతాయి. భవిష్యత్తులో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు రావని తెలియజేశారు. అసిస్టెంట్ లీగలేడు డిఫెన్స్ కౌన్సిల్ ఎం శ్రీదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేయకూడదని ఎవరైనా ఇటువంటి బాల్య వివాహాలను ప్రోత్సహించినచో ఇరువురి తల్లిదండ్రులతో పాటు పెళ్లి చేసిన పూజారి, ఫోటోగ్రాఫర్, పెండ్లికి హాజరైన పెద్దమనుషుల పై చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదిలేటి గ్రామ పెద్దలు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
16 అక్టోబరు 2024

## శుభకార్యాలలో పాల్గొన్న కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని మంగళవారం నాడు కోయిల్ సాగర్ గ్రామ ఓబిసి గ్రామ అధ్యక్షులు గొల్ల మొని శ్రీను ధర్మపత్ని సరిత గార్ల కుమార్తెల శారీ ఫంక్షన్ కు హాజరై శ్రీవల్లి, శ్రీ వెన్నెల వారిని ఆశీర్వదించిన జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల యువజన అధ్యక్షులు గోవర్ధన్ కోయిల్ సాగర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి కథలయ్య వెంకటయ్య .వెంకటయ్య కానిస్టేబుల్ . గోపాల్ టెక్నికల్ అసిస్టెంట్ . శేఖర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కె. రాణికి సన్మానం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కు ఇటీవలే నూతనంగా నియమించ బడిన మహిళా ఎస్ఐ కె. రాణిని మాల మహానాడు నాయకులు మంగళవారం శాలువాతో సన్మానం చేశారు. స్టేషన్ ఏర్పడి కొన్ని ఏళ్ళు గడుస్తున్నా మొదటి సారిగా మహిళా మారుమూల మండలానికి ఎస్ఐ గా రావడం మండల ప్రజలు హర్షించదగ్గ విషయమని మాల మహానాడు నాయకులు జెట్టి వెంకటస్వామి. మద్దిలేటి అన్నారు. మండల ప్రజలకు నూతన ఎస్ఐ మంచి సేవలందించి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆకాన్షించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల, మేజర్ న్యూస్ :** మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకుని అందరి కీ స్ఫూర్తిగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ నిలిచారు. వివరాల లోకి వెళ్లితే మండల కేంద్రమైన లింగాలలోని మృతి చెందిన ఉప్పరి చెన్నమ్మ (70) పార్థీవ దేహం వద్ద మంగళవారం పుష్పగుచ్ఛం ఉంచి నివాళ్ళు అర్పించారు. బాధితరాలి కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అంత్యక్రియలకు అయ్యే ఖర్చులను భరిస్తూ దశదినకర్మ నిమిత్తం 3 వేల రూపాయలు అందించడంతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఈకుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తో పాటు వ్యక్తిగతంగా తాను కూడా అన్నివిధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట దారారం దస్తగిరి తదితరులు ఉన్నారు.

## బలిజపల్లి. జంగమయపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి .. పేదింటి మరో విద్యార్థికి చేయూత

### - స్టడీ మెటీరియల్ కోసం రూ: 35000 అందజేత



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** జన్మనిచ్చిన ఊరికి విద్యా బుద్ధులు నేర్చిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు అవసరం అయినప్పుడల్లా తన ఉదారథను చాటుతూ వస్తుంది బలిజపల్లి జంగమ య పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ని పావని .. అదే పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్ నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న యశ్వంతి కి స్టడీ మెటీరియల్ కొనుగోలు చేసేందుకు పావని 35వేల రూపాయలను పంపగా గతంలో ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన జయశంకర్ మంగళవారం విద్యార్థిని ఇంటికి వెళ్లి నగదును అందజేశారు.. పూర్వపు విద్యార్థినీ పావని ప్రస్తుతం యూఎస్ఏ లో సాఫ్ట్ వెర్ ఉద్యోగి గా పనిచేస్తున్నారు .. పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పావని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా యశ్వంతి కుటుంబ సభ్యులు సాఫ్టేర్ ఉద్యోగిని పావని కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### ప్రజాభవన్‌లో నివాళులు అర్పించిన ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి

















**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి పిలుపు నిచ్చారు మంగళ వారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రజా భవన్ (ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం) లో ఆయన చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేటి యువత మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం భారతరత్న ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు 30వ వార్డు ఐజయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు, టీచర్లతో కలిసీ ఘనంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పించారు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం జరుపుకోవడం జరుగిందనీ. అందుకోసం 30వ వార్డు ఐజయ్యనగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కలిసీ ఘనంగా నివాళులు అర్పించి ఆయన చిత్ర పటానికి పూలు వేసి కలాం ఆయన జీవిత చరిత్రను చిన్నారులకు అంకితం చేసిన విధానాన్ని చిన్నారులకు చెప్పడం జరిగింది ఆ తరువాత చిన్నారులకు ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట మేజర్ న్యూస్ :** భారతీయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన శాస్త్రజ్ఞుడు క్షిపిని శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కొత్తకోట మండల పరిధిలోని కన్వెర్ట్ గ్రామంలో మాజీ సర్పంచ్ గాదం రాణీ పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ గాదం రాణీ పరమేష్ మాట్లాడుతూ విద్యారంగంలో ఆయన చేసిన సేవలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. మాజీ తాజా సర్పంచ్ గాదం రాణీ పరమేష్, సెక్రెటరీ ప్రదీప్, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మాజీ వార్డుసభ్యులు సురేష్, బాబు, గ్రామ యువకులు రామ్ రెడ్డి, భరత్, శేఖర్ శర్మ, డాక్టర్ నరసింహ, రాజు, అంజి, మల్లేష్, మైనార్టీ సోదరులు, కరీం, అబ్దుల్లా, పెద్ద అబ్దుల్లా, వన సేవకుడు కొబ్బరన విద్యార్థులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మంగళవారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మహనీయుల స్ఫూర్తి వేదికఆధ్వర్యంలో అంతరిక్ష శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త రాజకీయవేత్త మాజీ రాష్ట్రపతి పద్మభూషణ్, పద్మవిభూషణ్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి గంధం నాగరాజు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మండ్ల దేవన్న నాయుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజాగాయకుడు బాలేమియా డిటిఎఫ్ నాయకుడు నరసింహ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వరాచారి, సత్యంచారి,రమేచారి శ్రీనివాసాచారి, నాగార్జునాచారి. ఎమ్మార్పీఎస్ నాయకుడు శివశంకర్ కార్మిక సంఘం నాయకుడు కురుమయ్య ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాస్ శెట్టి విద్యార్థులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో నేడు మాజీ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా ఐజ పట్టణ కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ ఆవరణంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వరంలో ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అఖిలపక్ష కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త రాజకీయవేత్త మాజీ రాష్ట్రపతి పద్మభూషణ్, పద్మవిభూషణ్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐజ అఖిలపక్ష కమిటీ సభ్యులు చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, తాహెర్, హనుమంతు, పులికల్ ప్రభాకర్ అశ్వ మారెప్ప, కొండపల్లి కృష్ణ, జమ్మన్న, ధనరాజ్ మహేష్, అడివన్న, రంగు మద్దిలేటి, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మాల వీరేష్ జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో భారత జాతి మేధావి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్వ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతోష,పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ రఫీ, గ్రామపంచాయతీ సెక్రటరీ బుచ్చారెడ్డి, ఎం.పి.ఓ రాఘవేంద్ర,ఉపాధ్యాయులు మన్యం, రఘు, ప్రకాష్, మురళీ ప్రసాద్, శ్రీశైలం, రాజు, సురేష్, మల్లేష్, శ్రీనివాసులు, స్వరూప, విజయ కుమార్, జగన్నాథ్, మరియు గ్రామస్తులు మైను, రామచంద్రి, మౌలాలి, రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కౌకుంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకొని షేక్ అబ్దుల్ జహంగీర్ ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం భారత అనురంగంలో అత్యున్నత స్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. అలాగే ఆయన రాష్ట్రపతిగా దేశానికి సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, సూరిబాబు, రాజు ,శాంతన్న, బాలన్న, బురెడ్డి రాజు, ఎలిమే సత్యాన్న, నరసింహ, గ్రామ రైతులు యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**లింగాల, మేజర్ న్యూస్:** భారత క్షిపణి పితామహుడు మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయ మని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సాంకేతిక రంగాలలో భారతదేశం ముందంజలో ఉండే విధంగా శాస్త్రవేత్తగాను దేశ ప్రథమ పౌరుడిగా వివిధ రంగాలలో చేసిన సేవలను కొనియాడారు.తన ప్రతిభతో ఎన్నో పురస్కారాలు పొందాలని అన్నారు. రాష్ట్రపతిగా ఉన్న సమయంలో విద్యార్థులు, యువకులతోనే ఎక్కువగా గడిపారని చనిపోయే సమయంలో కూడా ఆయన విద్యార్థులతోనే ఉన్నారని గుర్తు చేశారు.కలాం జీవితం ఆదర్శనీయం,ఆచరణీయమని ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణ మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ తమ్ముడు మనుమడు త్రిశూల్ పుట్టినరోజు వేడుక కార్యక్రమానికి దేవరకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొని చిరంజీవి త్రిశూల్‌కు అందరి ఆశీస్సులతోపాటు భగవంతుని ఆశీర్వచనాలు వుండాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు చెకురి తల్లిదండ్రులతో పాటు పుట్టిన ఊరు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే జిఎంఆర్‌తో పాటు మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్ , సిడిసి చైర్మన్ పాపయ్య గారి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయేజ్ , జే.యం మిషేక్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రాములు యాదవ్ , కరాటే శ్రీనివాసులు యాదవ్ , సుభాష్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరమర్శించిన ఎమ్మెల్యే



**రేవల్లి మేజర్ న్యూస్ :** బండరావిపాకుల గ్రామానికి చెందిన దుస్సా బక్కయ్య, నాగమ్మ దంపతులు ఈనెల 11వ తేదీ శుక్రవారం రోజు సాయంత్రం కరెంట్ షాక్ గురై మృతి చెందిన విషయం తెలిసి మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదా వివరాలను అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు .బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన పోశయ్య అనారోగ్యంతో మృతి తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుని ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రేవల్లి మండలాధ్యక్షులు పర్వతాలు, మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె స్వామి, బాలస్వామి, సుబ్బారెడ్డి, సుల్తాన్, బాల్ రెడ్డి, సురేష్ గౌడ్, చిర్కపల్లి పరశురాముడు, పగిడాల రవి, తిరుపతయ్య, నీలవర్ధన్, రమేష్, గౌల నరసింహ, గోవర్ధన్, కార్యకర్తలు చిట్టి రాజుల మల్లేష్, సుభహాన్, జానకి రాములు, చిట్టి రాజుల శేఖర్, భాస్కర్ రెడ్డి, బాల పీరు, సుధాకర్, కృష్ణ, రాజయ్య, వేణు యాదవ్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## స్కై సెవెన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయంకృషి పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి పిలుపునిచ్చారు వనపర్తి పట్టణంలో ఏర్పాటుచేసిన స్కై సెవెన్ రెస్టారెంట్‌ను మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రారంభించారు . రెస్టారెంట్ యజమాని అక్కిమ్ ఆహ్వానం మేరకు వనపర్తి ఎమ్మెల్యే నూతన రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిమ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ ఎంపీపీ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త మున్సిపల్ కౌన్సిలర్స్ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గొంగల్లా ఈశ్వర్



**అలంపూర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గొంగల్లా ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు అలంపూర్ లోని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి అనువైన స్థలం ఉన్నదని వెంటనే ఇక్కడ చదువుకుంటున్న ఇంటర్ విద్యార్థులకు ఈ ప్రాంతంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకుంటారని జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకొని ఆలంపూర్ నియోజకవర్గ కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు వేరే సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారని పేద ప్రజలు తమ కుమారులను దూరప్రాంతాలకు పంపించి చదివించలేని స్తోమత లేని ప్రజలు ఉన్నారని పేద ప్రజల కొరకు పేద విద్యార్థుల కొరకు ప్రభుత్వం వెంటనే అలంపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా జీవో జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వేగవంతంగా నీటి సమస్యను పరిష్కరిస్తాం : మరికల్ ఎంపీవో పావని



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి తాగునీటి సమస్య ఉండటంతో గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడంతో మంగళవారం రోజున ఎంపీ ఓ పావని గ్రామాన్ని పరిశీలించి గ్రామ సెక్రటరీ అధికారితో సమస్యలను తెలుసుకున్నారు. దసరా పండుగ రోజు మృతి చెందిన లింగమ్మ గురించి వారి కుటుంబ సభ్యులతో చర్చించి విషయాన్ని తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ ప్రతిరోజు మిషన్ భగీరథ నుంచి సరైన సమయానికి తాగునీరు వచ్చే విధంగా ఉంటుందని తెలిపారు. మిషన్ భగీరథ తాగునీరు పైప్ లైన్ కు ఒక గేట్ వాళు అమర్చి నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు గ్రామ కార్యదర్శి మల్లేష్ సస్పెండ్ చేయాలని ట్రైనింగ్ కలెక్టర్ కు వినతిపత్రం పై సమగ్ర విచారణ చేపట్టి కలెక్టర్ కు నివేదిక అందిస్తామన్నారు. మృతిచెందిన లింగమ్మ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు రాజు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్‌లో గ్రామ పంచాయతీల రోడ్డు నిర్మాణాలకు మహర్దశ

### - మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ హర్షం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని రాష్ట్ర ప్రజల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ కొత్తరోడ్లు నిర్మాణ మరమ్మత్తులకు శ్రీకారం చుట్టడం పట్ల మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరుణ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా మారుమూల పల్లెలకు రోడ్డు సౌకర్యం కల్పించడంపై ప్రాధాన్యం కల్పిస్తూ 92 నియోజవర్గాల పల్లెలకు మధ్య అనుసంధానంగా ఉండే లింకురోడ్లను కూడా నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రయాణాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1323.86 కిలోమీటర్ల మేరకు రూ.1377.66 కోట్లను విడుదల చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాలంలో కనీసం చిన్నచిన్న మరమ్మత్తులకు కూడా నోచుకోని రోడ్లకు ఈసారి కాంగ్రెస్ హయాంలో మహర్దశ పట్టిందన్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు అనేక జిల్లాల్లో గ్రామీణ రోడ్లు, లింకు రోడ్లు దెబ్బతిన్న సంగతి తెలిసిందేనని వాటి పునరుద్ధరణ కోసం కూడా ఇప్పటికే రూ.24 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో 1323.86 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందుకు సీఎం రేవంత్‌రెడ్డికి , పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సితక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అవసరాన్ని, అవకాశాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేయించేందుకు కృషిచేలని ప్రభుత్వాన్ని కోరారు.

## బదిలీ పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

### - ఉపాధ్యాయ సంఘాల వినతి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా లో గత జులైలో జరిగిన బదిలీలలో బదిలీ పొంది రిలీవర్ లేని కారణంగా విడుదల కానీ ఉపాధ్యాయులను వారు బదిలీ పొందిన పాఠశాలలకు పంపించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాల పక్షాన మంగళవారం జిల్లా విద్యాధికారి రవీందర్ కు విజ్ఞప్తి చేశారు. డీఈఓ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో చేరిన అనంతరం సీనియర్ ఉపాధ్యాయులను పాఠశాలలకు ఇబ్బంది లేకుండా చూసి విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, తపస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్, బాబు నాయుడు, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య, శ్రీశైలం, వెంకటేష్, టీపీటీఎఫ్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

### - సెటగోపం శ్రీనివాసాచార్యులు



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** ధూప దీప నైవేద్య అర్చకుల సంక్షేమమే ధ్యేయంగ ఆవిర్భవించిన స్వధర్మ ధూప దీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్ల. ఈ సందర్భంగ సంఘ సభ్యులు మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో ధూప దీప నైవేద్య అర్చకలు ఆర్థిక సమస్యలతో ఎన్నో కష్టాలు పడుతూ మానసిక క్షోభను అనుభవిస్తున్నారని నెలనెల జీతాలందక బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వీరి సమస్యల పరిష్కారంకోసం నిర్విరామ కృషి చేస్తామని తెలియజేశారు. అర్చకుల అభివృద్ధి కోసం పాటుపడతామని మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తామని తెలిపారు. భాగంగ అధ్యక్షులుగా శఠగోపం శ్రీనివాస చార్యులు, ప్రధాన కార్యదర్శిగా పి.బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా వేముల శశాంక శర్మ, కోశాధికారిగా గాజుల ఆనందు,సభ్యులుగా ఎస్. అనంతరాములు,సాతాని వెంకటయ్య ఎన్నిక కాబడ్డారని ఒక ప్రకటన లో తెలియజేశారు.

## మృత్యురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**వనపర్తి రురల్, మేజర్ న్యూస్ :** చీమనగుంటపల్లి గ్రామం సోలార్ తాండ కి చెందిన నేనావత్ మన్నెమ్మా అనారోగ్యంతో మృతి చెందారు.. ఇట్టి విషయాన్నీ తాండ యువకులు మహేష్ నాయక్ వనపర్తి జిల్లా యువనాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియపర్చగా వెంటనే స్పందించిన సాయి యాదవ్ మన్నేమ్మ కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం, మొదటి కందూరు ( గ్యర్వీ)

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలం వల్లభరావు పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం తో పాటు ఏటా మొదటి కందూరు ( గ్యర్వీ)చేయడం గత 25 సంవత్సరాల నుండి మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో జరుపుకుంటున్నారు, సోమవారం రాత్రి మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం ఘనంగా నిర్వహించి గ్రామంలో ఊరగింపుతో వచ్చి దర్గా లో ఫతేహ లు ఇచ్చారు. మంగళవారం మొదటి కందూరు (గ్యర్వీ)అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద జహంగీర్, ఇస్మాయిల్, ఖాజమైనదిన్ ,పల్లె జహంగీర్ ,సయ్యద్, ఫహీం,సమీర్ గులాం, రబ్బాని, గౌస్, రహీం, మైనారిటీ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత -ఎస్ఐ రాముడు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ గ్రామంలో మనోహర్ అనే వ్యక్తికి చెందిన కిరాణా షాపులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి 5370/- రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి మనోహర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాముడు తెలిపారు.

## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 14వ వార్డుకు చెందిన ప్రభాకర్ కిడ్నీ సంబంధిత వైద్యం కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఎమ్మెల్యే హైద్రాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు వైద్య సహాయ సహకారార్థం (250, 000) రెండు లక్షల యాభై వెలు ఎల్‌ఓసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో డబ్బులు చెల్లించలేని పేద బడుగు బలహీన వర్గాల వారి వైద్య ఖర్చులకోసం నిస్సహాయులకు ఆపద సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటుందన్నారు. కావున ఆపదలో ఉన్న ప్రజలు సహాయార్థం ప్రభుత్వాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్ , కృష్ణారెడ్డి , మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , మాకు వార్డు సభ్యులు సుభాష్ , భాస్కర్ బాధ్యత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నాలుగు వేల పింఛన్ పెంపు ఏమాయా...?

### - బిఆర్ఎస్ నాయకులు భీమ్



**కృష్ణ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఆరు గ్యారెంటీల హామీలతో ప్రభుత్వం ఏర్పాటై వృద్ధులకు నాలుగు వేల పింఛన్ అందిస్తామని పది నెలలు కాలం గడుస్తున్న అమలు చేయకపోవడంతో కున్సి గ్రామ బిఆర్ఎస్ నాయకులు భీమ్ విమర్శించారు. మంగళవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.2 వేల పింఛన్ ను రూ 4వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రకటించి, రూ.4వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచూతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 10 నెలలైనా అమలు చేయక ఆదమరిచారన్ని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయంలో వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్లు పెంచి ప్రతి నేల క్రమం తప్పకుండా అందజేసిన ఘనత కేసిఆర్‌ది అన్నారు. ముఖ్యంగా రైతులకు అందించే పెట్టుబడి సాయం రైతు భరోసా ఇప్పటి వరకు జాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలు సంపూర్ణంగా అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు భీమ్ డిమాండ్ చేశారు.

## మంగలి కృష్ణయ్య కుటుంబానికి అండగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోనీ 10వ వార్డు నాగవరం చెందిన మంగలి కృష్ణయ్య గతంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి ప్రమాద సంఘటనను తీసుకెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి విద్యుత్‌శాఖ నుండీ రావలసిన నష్టపరియారాన్ని వెంటనే చెల్లించాలని కోరడంతో విద్యుత్ శాఖ అధికారులు ఆ శాఖ నుండి రావలసిన 5 లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని మంజూరు చేయగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మృతుడు మంగలి కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి అందజేశారు కార్యక్రమంలో కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ మున్సిపల్ చైర్మన్ మహేష్, సింగల్ విండో డైరెక్టర్ నాగేశ్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ బాలరాజు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పకడ్బంది చర్యలు తీసుకోండి

### - నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ జానకి
### - బాలానగర్ చౌరస్తాలో సీఐ, ఎస్‌ఐలతో కలిసి ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ప్రమాదాలకు నిలయంగా మారిన బాలానగర్ మండల కేంద్రంలో చేపట్టబోయే ఫ్లైఓవర్ నిర్మాణం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ జిఎంఆర్ సంస్థకు జిల్లా ఎస్పీ జానకి పలు సూచనలు చేశారు. మంగళవారం ఈమెరకు బాలానగర్ మండల ముఖ్య కూడలిలో జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, బాలానగర్ ఎస్ఐ తిరుపాజి, జిఎంఆర్ సంస్థ సిబ్బందితో కలిసి ఫ్లైఓవర్ నిర్మించే ప్రాంతాన్ని తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణం చేసే సమయంలో తలెత్తే ట్రాఫిక్కు ను దృష్టిలో పెట్టుకొని రోడ్డును ముందే విస్తరించాలన్నారు. అలాగే ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు విద్యుత్ దీపాలను మరింత ఏర్పాటు చేసి వాహనదారులకు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు తమ పోలీసు సిబ్బందికి జిఎంఆర్ సంస్థ సిబ్బంది కూడా సహకరించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా డ్వాక్రా మహిళా సంఘాలకు శ్రీనిధి రుణాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న నవాబుపేట్ మండల పరిధిలో గల యన్మన్ గండ్ల,లింగంపల్లి గ్రామాలలో నాటుకోళ్ల పెంపకం యూనిట్లను, నవాబుపేట మండలంకేంద్రంలో సీతాఫలాల ప్రాసెసింగ్ కేంద్రంను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించి నిర్వాహకుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలు అన్నిరంగాలలో రాణించే విధంగా అవకాశం కల్పిస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహిళా శక్తి'కార్యక్రమాలను సమర్ధవంతంగా ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు వ్యాపారులుగా ఎదగాలి అన్నారు. లింగంపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పాఠశాలలో గల ప్రహరీ గోడ, మరుగుదొడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ తహసిల్దార్ శ్రీనివాస్, నవాబుపేట్ ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ బద్రునాయక్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, ఏపీవో జ్యోతి, ఏపిడి జోజప్ప, డిపిఎం నాగలక్ష్మి, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులు క్రమశిక్షణ ,చిత్తశుద్ధితో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** డి.ఎస్.సి.2024 ఉపాధ్యాయ నియామకంలో ఎంపికైన ఉపాధ్యాయులు క్రమ శిక్షణ,చిత్త శుద్ధితో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో పోస్టింగ్ లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అందచేశారు. ఈ సందర్భంగా డి.ఎస్. సి 2024 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి పోస్టింగ్ అందిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల పైనే ఉందని,విద్యార్థులకు మంచి బోదనతో విద్యా బోధన అందించాలని కోరారు.కోరుకున్న చోట పోస్టింగ్ వచ్చినా రాక పోయినా విధులు క్రమ శిక్షణ తో నిర్వహించాలని,భవిష్యత్ లో బదిలీ లలో మళ్ళీ అవకాశం వస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ ,అదనపు కలెక్టర్(రెవెన్యూ) ,జడ్.పి.సి. ఈ. ఓ,డి. ఈ. ఓ సభ్యులుగా గల కమిటీ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఆప్షన్ తీసుకొని కమిటీ నియామకం చేశారు. 196 మంది అభ్యర్థులను పోస్టింగ్ ఎంపిక చేసినట్లు డి. ఈ. ఓ వివరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు ,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి. ఈ. ఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి



**కోస్గి మేజర్ న్యూస్:** జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు గుండుమాల్ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి గణేష్ ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బల్ రాజ్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో హ్యాండ్ బాల్ పోటీలకు ఎన్నికైన10వ తరగతి విద్యార్థి గణేష్ ను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమ వర్ధిని మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈనెల 2 నుండి 5 వరకు కోస్గి లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన గణేష్ జాతీయ పోటీలకు ఎంపికవడం పట్ల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గణేష్ మునుముందు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. అనంతరం విద్యార్థి మాట్లాడుతూ నా వెన్నంటి ఉంది నన్ను ప్రోత్సహించిన బాల్ రాజ్ సార్ గారికి మరియు ఉపాధ్యాయులకు కృత్ఞతలు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456